క్లుప్తంగా

రేపు పిరమిడ్ ధ్యాన మందిరం ప్రారంభం

అచ్చంపేట: పట్టణంలోని నాగర్‌కర్నూల్ రోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీసాయి పిరమిడ్ ధ్యాన మందిరం ఈ నెల 27న మధ్యాహ్నం 12 గంటలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, ఎంపీ పోతుగంటి రాములు ప్రారంభిస్తారని కార్య నిర్వాహకులు సంబు భాస్కర్, కొత్త శ్రీధర్‌రావు, నీల శ్రీధర్, రామారావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆధ్యాత్మిక గురువు బిక్షమయ్య, పిరమిడ్ గ్రాండ్ మాస్టర్ పరిణీత పత్రి హాజరవుతారని పేర్కొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

పెద్దకొత్తపల్లి: మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని ఎంపీడీఓ కృష్ణయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీఓ లక్ష్మణ్ పాల్గొన్నారు.

అన్య మత ప్రచారం అడ్డగింత

కొల్లాపూర్: పట్టణంలోని పాతబస్టాండ్ ఏరియాలో అన్య మత ప్రచారం నిర్వహిస్తున్న వారిని శుక్రవారం సాయంకాలం భజరంగ్‌దళ్ నాయకులు అడ్డుకున్నారు. భజరంగ్ దళ్ జిల్లా నాయకులు సుంకరి పురేందర్ అన్య ప్రచారం కోసం వచ్చిన వారి వాహనాన్ని అడ్డగించారు. అనంతరం మత ప్రచారకులను అక్కడి నుంచి పంపించారు. దీనిపై ఎటువంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు వెల్లడించారు.

మురుగుకాల్వలు నిర్మించాలి

తాడూరు: మండల కేంద్రంలోని పోచమ్మ కాలనీలో మురుగుకాల్వలు నిర్మించాలని బీఎంపీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ విజయ్ డిమాండ్ చేశారు. శుక్రవారం కాలనీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్లు, మురుగుకాల్వలు లేక కాలనీలో దుర్వాసన వెదజల్లుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధిలైట్లు అమర్చకపోవడంతో దళితవాడ చీకటిమయంగా మారిందన్నారు. కార్యక్రమంలో నాయకులు జగన్, కృష్ణయ్య, హుస్సేన్, బొజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ల విడుదల

బల్మూర్: అచ్చంపేట పట్టణంలో సెప్టెంబర్ 10న నిర్వహించే బీఎస్పీ నల్లమల నగర వాల్ పోస్టర్లను శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆపార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ నాగర్జున విడుదల చేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు, మల్లయ్య, కృష్ణ, పానుగంటి ఈశ్వర్, శ్రీశైలం పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాల పరిశీలన

చారకొండ: మండలంలోని తుర్కలపల్లిలో శుక్రవారం క్రీడా ప్రాంగణాన్ని ఎంపీడీఓ జయసుధ సందర్శించారు. పనులను పరిశీలించారు. మండలంలోని క్రీడాప్రాంగణాలను అందుబాటులోకి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి, కుర్మయ్య, ఉపాధి అధికారులు, నాయకులు రాంకొండ తదితరులు ఉన్నారు.


మొక్కలను సంరక్షించాలి

బిజినేపల్లి: కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కెనాల్ కాల్వపై నాటిన మొక్కలకు నీటిని అందించి సంరక్షించాలని ఎంపీడీఓ కృష్ణయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని సల్కర్‌పేటలో పలు అభివృద్ధి పనులు, వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అక్రమ తరలింపు అవాస్తవం

మన్ననూర్: స్థానిక గిరిజన బాలికల వసతి గృహానికి సరఫరా కావాల్సిన బియ్యం అక్రమంగా తరలించారన్నది అవాస్తవని వార్డెన్ మంగమ్మ పేర్కొన్నారు. ఈ విషయమై వార్డెన్ మాట్లాడుతూ గృహానికి అవసరైన బియ్యంను పౌరసరఫరాల శాఖ అచ్చంపేట నుంచి లారీలో తీసుకొస్తున్న క్రమంలో మార్గమధ్యలో వాహనంలో సమస్య తలిత్తితే ఇద్దరు వర్కర్లను రక్షణగా ఉంచి రైస్ మిల్లు వద్ద ఉంచామని పేర్కొన్నారు. మరుసటి రోజు నేరుగా వసతి గృహానికి తీసుకొస్తున్న క్రమంలో కొందరు గమనించి అవాస్తవాలు ప్రచారం చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిజనిర్ధారణకు వసతి గృహానికి వచ్చిన అధికారి అసలు విషయాన్ని తెలిపామని ఆమె పేర్కొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



నాగర్‌కర్నూల్‌రూరల్: మండలంలోని దేశిటిక్యాల పశువైద్య కేంద్రంలో శుక్రవారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్యాధికారి డాజీవీ రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ కల్పన, అసిస్టెంట్ శ్రావణి, ఓఏస్‌లు నిరంజన్, భాస్కర్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉప్పునుంతల కేదారేశ్వరాలయంలో..



మన్ననూర్ వేణుగోపాల స్వామి ఆలయంలో..



కల్వకుర్తి వాసవీ దేవాలయంలో ..

మహాలక్ష్మి నమోస్తుతే



నాగర్‌కర్నూల్ సత్యసాయిబాబా ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు చేస్తున్న భక్తులు

కందనూలు: జిల్లా కేంద్రంలోని భగవాన్ సత్య సాయి బాబా దేవాలయంలో 81 మంది భక్తులతో సామూహిక వరలక్ష్మి వ్రతాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు వావిలాల రాజశేఖర్ శర్మ మాట్లాడుతూ శ్రావణమాసంలో అష్టమూర్తులైన అమ్మవారిని విశేషంగా ఆరాధించిన వారికి జ్ఞాన, ధన, గుణ సంపదతో పాటు అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. అమ్మవారి కృపా కటాక్షాలు పొందుతారన్నారు. గణపతి, కలశ పూజలు నిర్వహించారు. సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అదేవిధంగా ఎర్రగడ్డలోని సరస్వతి శిషుమందిర్ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు సామూహిక వరలక్ష్మి వ్రతం ఆచరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎలిమేటఈశ్వరయ్య, సాయి భక్తులు శారద, సింధు, సునీత, రమ, సువర్ణ, సాయి భక్తులు మహిళలు, పాల్గొన్నారు.

కోడేరు: మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించారు. మండల కేంద్రంలోని ఉమామహేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జంగం శివయ్య ఉన్నారు.

కొల్లాపూర్: పట్టణంలోని మాధవస్వామి దేవాలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ విజయ్‌కుమార్, బాలపీరు, వెంకటస్వామిగౌడ్, రామకృష్ణగౌడ్ తదితరులు పర్యవేక్షించారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి, వెంకటేశ్వర దేవాలయాల్లో సామూహిక వ్రతాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ రమేశ్ బాబు అన్నదానం చేశారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించారు. దేవల్‌తిరుమలాపూర్ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తాడూరు: మండలంలోని శిర్సవాడ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ఆవరణలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. అనంతరం కుంకుమార్చన, అభిషేకం తదితర పూజలు చేశారు. పూజారి జగదీశ్వరాచారి, యాదయ్య, జయ్యమ్మ ఉన్నారు.

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని కేదారేశ్వరాలయంలో మహిళలు కంకణాలను ధరించి సామూహిక వరలక్ష్మి వ్రతం చేశారు. అమ్మవారికి ఇష్టపదమైన వంటలతో నైవేద్యాలు సమర్పించారు.

మన్ననూర్: స్థానిక వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహించిన వరలక్ష్మి వ్రతానికి మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో సంబుశోభ, ప్రభావతమ్మ, జయమ్మ, శోభ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

లింగాల: ఇళ్లను మామిడి తోరణాలతో అందంగా అలంకరించుకొని, నూతన వస్త్రాలను ధరించి వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించారు. అనంతరం లక్ష్మీదేవికి ఇష్టమైన పిండి వంటలు చేసి నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

పెంట్లవెల్లి: మండలంలోని జటప్రోల్, గోపులాపురం, పెంట్లవెల్లి, మంచాలకట్ట గ్రామాలలో వరలక్ష్మి వ్రతం ఆచరించారు. ఇళ్లలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి నైవేద్యాలు సమర్పించారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయం, విశ్వబ్రాహ్మణ వీధిలో వరలక్ష్మీదేవి వ్రతాన్ని చేశారు. అమ్మవారికి చోడభోపార పూజలు, కుంకుమార్చన నిర్వహించారు.

ఘనంగా విందేశ్వరిప్రసాద్ జయంతి



కొల్లాపూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలో సామాజిక న్యాయ పరిరక్షకుడు, ఓబీసీ రిజర్వేషన్ పితామహుడు మండల నివేదిక రూపశిల్పి విందేశ్వరిప్రసాద్ 105వ జయంతిని శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆ సంఘం జిల్లా కన్వీనర్ రవిందర్‌గౌడ్, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కుంభం మల్లేష్‌గౌడ్, తాళ్ల నిరంజన్, కొట్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో శుక్రవారం యాదవ జాగృతిసేన నాయకుడు బీపీ మండల్ జయంతి వేడుకలు నిర్వహించారు. మండల్ చిత్రపటానికి నాయకులు రాముయాదవ్, సత్యనారాయణయాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేకల రాముడుయాదవ్, సాయిలు యాదవ్, వేణుగోపాల్‌యాదవ్, రామరాజుయాదవ్, మల్లిఖార్జున్ యాదవ్, కృష్ణయ్యయాదవ్ తదితరులున్నారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యం



ఉప్పునుంతల: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ఏఐసీసీ పరిశీలకుడు పీవీ మోహన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణతో కలిసి ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపుకోసం కార్యకర్తలు కంకణబద్దులై పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, నాయకులు రాజేందర్, జగన్‌మోహన్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, తిర్పతయ్యగౌడ్ పాల్గొన్నారు.

బల్మూర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్‌గౌడ్, సర్పంచ్ శ్రీనువాసులు, నాయకులు ఖదీర్, మోహన్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైనికుల్లా పనిచేస్తే విజయం తథ్యం

లింగాల: గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేస్తే విజయం మనదేనని ఏఐసీసీ పరిశీలకుడు పీవీ మోహన్, నాగర్‌కర్నూల్ డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీనియర్, యువజన కాంగ్రెస్ కార్యాలయాలను శుక్రవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో అసెంబ్లీకి జరుగబోవు సాధారణ ఎన్నికల్లో విభేదాలను దూరం పెట్టి ఐకమత్యంతో పని చేయాలని సూచించారు. పార్టీ అమలు చేయనున్న పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. అంతకు ముందు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగమ్మ, వైస్ ఎంపీపీ నారాయణగౌడ్, మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రాథోడ్, పట్టణ అధ్యక్షులు వెంకటయ్య, నాయకులు కొండల్‌రావు, లక్ష్మణ్‌నాయక్, భాస్కర్, ఇందిరమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

కందనూలు: డీఈఓ కార్యాలయంలో ఇద్దరు ఉపాధ్యాయులు పైరవీలు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ ఉదయ్‌కుమార్‌కు గ్రాడ్యుయేట్స్ సంఘం కార్యదర్శి భరత్ కుమార్ ఫిర్యాదు చేశాడు. ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, వేంకటేశ్వర్ శెట్టి పైరవీకారులుగా అవతారం ఎత్తారని వివరించారు.

యువకుడిని కాపాడిన పీటీజీ విద్యార్థులు


మన్ననూర్: గ్రామంలోని పీటీజీ పాఠశాలకు తూర్పు భాగంలో అటవీ సరిసర ప్రాంతంలోని ఎర్రకుంట నీటి మడుగులో గుర్తు తెలియని యువకుడు సగం వరకు మునిగి ఉండటాన్ని విద్యార్థులు గమనించారు. వెంటనే విద్యార్థులు అక్కడికి వెళ్లి యువకుడిని బయటకు తీశారు. ఎంపీటీసీ శ్రీనువాసులుకు సమాచారం ఇచ్చారు. ఎంపీటీసీ బాధితుడిని బైక్‌పై చికిత్స నిమిత్తం పీహెచ్‌సీకి తరలించాడు. ప్రథమ చికిత్స అనంతరం అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. యువకుడు నిస్సాహాయ స్థితిలో ఉండటంతో ఎవరితో మాట్లాడలేదు. బాధితుడి వివరాలు తెలిస్తే అమ్రాబాద్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ ఆదిరెడ్డి పేర్కొన్నారు.

స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదాం



అచ్చంపేట రూరల్: స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్ కోరారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంకు సాధిస్తే మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ఇప్పటికే 20 టీంలు ఏర్పాటు చేశామని, వంద శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు, మేనేజర్ అనిత, ఏఈ హేమలత, కౌన్సిలర్లు మనోహర్‌ప్రసాద్, శ్రీనివాసులు, రమేష్ పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా సన్మానం



కల్వకుర్తి రూరల్: బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన దుర్గా ప్రసాద్‌ను శుక్రవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో కర్ణాటక ఎమ్మెల్యే భరత్ శెట్టి, జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు ఆచారి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్, నర్సింహా, నర్సిరెడ్డి, కృష్ణగౌడ్, రవిగౌడ్, శేఖర్‌రెడ్డి, అభిలాష్, బాబీదేవ్, శివ, రహమతుల్లా పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



కల్వకుర్తిరూరల్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కల్వకుర్తి వైస్ ఎంపీపీ గోవర్ధన్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ సౌజన్యంతో పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మధు సహకారంతో అన్నదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ రమేశ్‌బాబు, కౌన్సిలర్ మధు, కల్మిచర్ల రమేష్, శ్రీధర్, పీఆర్‌టీ శ్రీనివాస్, జగదీశ్వర్, కౌన్సిలర్ భోజిరెడ్డి, గోపాల్, రఘు తదితరులు పాల్గొన్నారు.

చారకొండ: మండలంలోని జూపల్లిలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదినం సందర్భంగా బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సీరాజ్ కేక్ కట్ చేశారు.

వెల్దండ: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ జన్మదినం సందర్భంగా బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు భూపతిరెడ్డి, మాజీ ఎంపీపీ జయప్రకాష్ కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అదేవిధంగా పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరించారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

వెల్దండ: మండలంలోని తిమ్మినోనిపల్లి గ్రామానికి చెందిన శేఖర్, కొండల్‌లు వేర్వేరు ప్రమాదాల్లో గాయపడి ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకుడు గండకోట రాజు వారిని పరామర్శించి రూ.6వేల చొప్పున్న ఇద్దరకి రూ.12వేల ఆర్థికసాయం అందజేశారు.

గుండెపోటుతో బీఆర్‌ఎస్ నాయకుడి మృతి

మన్ననూర్: అమ్రాబాద్ మండలం ప్రశాంతినగర్ (మన్ననూర్) గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు, పేయింటర్ మేతరి చంద్రమౌళి (46) గుండెపోటుతో మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం కొన్ని రోజుల నుంచి హైదరాబాద్‌లో ఉంటూ పనినిమత్తం భువనగిరి జిల్లాకు వెళ్లాడు. అక్కడ గురువారం రాత్రి గుండెపోటుకు గురికావడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని స్వంత గ్రామం ప్రశాంతినగర్‌కు తీసుకువచ్చారు. మృతునికి భార్య నీరంజమ్మతో పాటూ నలుగురు కూతుర్లు ఉన్నారు.

ఎమ్మెల్యే గువ్వల పరామర్శ

గుండెపోటుతో మృతి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు చంద్రమౌళి భౌతికాయానికి పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం, పార్టీ తరుపున అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

తాడూరు: మండలంలోని లచ్చిరాంతండాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శంకర్‌నాయక్ అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని శుక్రవారం కాంగ్రెస్ నాయకుడు నాగం శశిధర్‌రెడ్డి కుటుంబసభ్యులకు పరామర్శించారు.

తెలకపల్లి: మండల కేంద్రంలో అనారోగ్యంతో వృద్ధురాలు తుమ్మ లచ్చలమ్మ మృతి చెందింది. అదేవిధంగా గుండె పోటుతో ఎం శ్రీనివాస్‌గౌడ్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఈదుల నరేందర్‌రెడ్డి శుక్రవారం మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బీఆర్‌ఎస్ విజయం ఖాయం



అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్: ప్రజా దీవెనలతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అసెంబ్లీ అభ్యర్థుల జాబితా ప్రకటించిన తర్వాత ఆయన తొలిసారిగా కొల్లాపూర్ నియోజకవర్గానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. వాహనాల ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని మహనీయుల విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో రెండోసారి గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో ఎమ్మెల్యే బీరంహర్షవర్ధన్‌రెడ్డికి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. కొల్లాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండోసారి టికెట్ కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. జటప్రోల్, పెంట్లవెల్లి నుంచి ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంటేశ్వర్లు, రాజేష్, సురేందర్‌గౌడ్, శేషు, హనుమంతు, ఖాజా, నాగరాజు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం: గువ్వల



అమ్రాబాద్: నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములుకావాలని కోరారు.

నేడు మంత్రి పర్యటన...

అచ్చంపేట నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు శనివారం ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శంకుస్థాపన చేస్తారని ఎమ్మెల్యే తెలిపారు. అమ్రాబాద్ మండలంలో హరితహారంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అంతకుముందు పదర మండలం వంకేశ్వరం గ్రామానికి చెందిన కార్యకర్త గుండెపోటుతో మృతి చెందిన ఈశ్వరయ్య కుటుంబాన్ని పరామర్శించారు.

తండాల అభివృద్ధికి కృషి

వెల్దండ: గిరిజన తండాల అభివృద్ధికి కృషి చేస్తామని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సిలోనిబావితండాలో మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈదమ్మబండతండాలో అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దేశ రక్షణే బీజేపీ లక్ష్యం

బల్మూర్: దేశ రక్షణే బీజేపీ లక్ష్యమని కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే సిమెంట్ మంజు అన్నారు. మండలంలోని కొండనాగులలో శుక్రవారం బల్మూర్, లింగాల మండలాల శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు, బూత్ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు సతీష్ మాదిగ, మంగ్యానాయక్, బాలాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, అసెంబ్లీ కన్వీనర్ రేణయ్య, అరవింద్, మండల అధ్యక్షుడు పెద్దయ్య, యాదగిరి, సలేశ్వరం, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: రవాణ రంగ కార్మికుల కోసం వేల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం డీటీఓ ఎర్రిస్వామికి సీఐటీయూ జిల్లా నాయకులు పొదిల రామయ్య వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో రవాణ రంగ కార్మికులు రాము, ఇస్మాయిల్, చెన్నయ్య పాల్గొన్నారు.

గ్రామాలను సందర్శించిన అదనపు డీఆర్‌డీఓ

అమ్రాబాద్: రాష్ట్రం ఎస్సీ సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు శనివారం అమ్రాబాద్ మండల పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల పరిశీలన కోసం జిల్లా అదనపు డీఆర్‌డీఓ రాజేశ్వరి శుక్రవారం మండలంలోని మన్ననూర్, మాచారం, వెంకటేశ్వర్లబావి, కొత్తపల్లి, అమ్రాబాద్, కుమ్మరోనిపల్లి గ్రామాలను తిరిగి పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీఓ రామ్మోహన్, ఏపీడీ శ్రీనివాసులు ఉన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు



కల్వకుర్తి పోలీస్‌స్టేషన్‌లో..

కల్వకుర్తిరూరల్: ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యం నిరసిస్తూ శుక్రవారం కలెక్టరేట్ల ముట్టడి చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని బీజేపీ నాయకులను ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. బీజేపీ నాయకుల అరెస్టులను రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దుర్గాప్రసాద్ తీవ్రంగా ఖండించారు. అరెస్టయిన వారిలో కృష్ణగౌడ్, రాఘవేందర్‌గౌడ్, సురేందర్ గౌడ్, రవిగౌడ్, శ్రీధర్ తదితరులతో పాటు పలువురు ఉన్నారు.

చారకొండ: చలో కలెక్టరేట్ ముట్టడికి తరలిన బీజేపీ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బీజేవైఎం మండల అధ్యక్షుడు రవి, నాయకులు శ్రీకాంత్, రవి, అంజనేయులు తదితరులు ఉన్నారు.

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల బీజేపీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. మండల ఇన్‌చార్జ్ కొండనాగేష్, సుధాకర్, వెంకట్‌నారాయణ, సాంబశివుడు ఉన్నారు.

తెలకపల్లి: కలెక్టరేట్ ముట్టడికి తరలకుండా బీజేపీ మండల అధ్యక్షుడు నరేంద్రాచారి, రాజేశ్‌గౌడ్, వెంకటేశ్‌లను ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

వెల్దండ: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం సొంతపూచీకత్తుతో విడుదల చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ పేర్కొన్నారు.

ఏఎన్‌ఎంల సమస్యలు పరిష్కరించాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: రెండో ఏఎన్‌ఎంల సమస్యలు పరిష్కరించాలని మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో సమ్మెకు ఆయన సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్, నాయకులు చిన్నపాగ శ్రీనివాసులు, ఏఎన్‌ఎంలు హిమబిందు, భాగ్య, పార్వతమ్మ, ఇందిర, సుందరమ్మ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మన్ననూర్: రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ ఆదేశాల మేరకు గిరిజన కోఆపరేటివ్ సంస్థ (జీసీసీ) పాలక వర్గం సభ్యుల ఎన్నికలు నిర్వహిస్తునట్లు శుక్రవారం బీఎం సంతోష్ కుమార్, అసిస్టెంట్ రిజిస్టర్ ఎన్నికల అధికారిణి ఎం ఇందిరమ్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సెప్టెంబర్ 6వ తేదీన ఎన్నికలు ఉంటాయని తెలిపారు. మొత్తం గిరిజన ప్రాథమిక సహకార సంఘంలో 106 మంది గిరిజనులు మాత్రమే సభ్యులుగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ నెల 29వ తేదీ నుంచి 31వ తేదీ లోపు రూ.500లు రుసుముతో మన్ననూర్‌లోని గిరిజన ప్రాథమిక సహకార సంస్థ (జీసీసీ) కార్యాలయంలో మధ్యహ్నం 3 గంటల వరకు దరకాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు జీసీసీ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.